ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 8 పేజీలు

తిరుపతి చిత్తూరు



ముగిసిన నామినేషన్ల ఘట్టం

- తిరుపతిలో వైసిపి, టిడిపి ఘర్షణ
- రాళ్లు రువ్వుకున్న శ్రేణులు
- లాఠీఛార్జి చేసిన పోలీసులు
- సూళ్లూరుపేటలో వైసిపి శ్రేణుల మధ్యే..

పోటాపోటీగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పులివర్తి నాని నామినేషన్ ర్యాలీలు

ప్రజాశక్తి - రామచంద్రాపురం, సూళ్లూరుపేట

నామినేషన్ల పర్వం గురువారంతో ముగిసింది. ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లపర్వాన్ని అట్టహాసపు ర్యాలీలతో నిర్వహించారు. చంద్రగిరిలో వైసిపి, టిడిపి శ్రేణులు భారీ ర్యాలీతో చంద్రగిరి నుంచి తిరుపతి ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఇరు గ్రూపులు ఒకేసారి రావడంతో ఇరు పార్టీల కవ్వింపు చేష్టలతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు స్వల్ప లాఠీఛార్జితో శాంతింపజేశారు. అలాగే సూళ్లూరుపేటలో కిలివేటి సంజీవయ్య నామినేషన్ సందర్భంగా సొంత పార్టీలోనే నాయకులు సవాళ్లు విసురుకోవడంతో కొంతసేపు ఆసక్తిదాయకంగా మారింది.

తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద ఘర్షణ

చంద్రగిరి నియోజక వర్గంలో టిడిపి, వైసిపి అభ్యర్థుల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి కార్యాలయం (ఆర్డీవో) ముందు గురువారం మధ్యాహ్నం ఇరు పార్టీల కార్యకర్తలు రాళ్లు విసిరి దాడులు చేసుకున్నారు.. చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే 2 లో

సిపిఐ అభ్యర్థి పి.మురళిని గెలిపించాలంటూ...

రౌడీయిజాన్ని రూపుమాపింది కమ్యూనిస్టులే..

ఇండియా ఫోరం తిరుపతి అభ్యర్థితో సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతిలో వీధిరౌడీలను, గూండాలను తరిమికొట్టి ప్రశాంత వాతావరణం కల్పించడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని సిపిఎం నేత కందారపు మురళి అన్నారు. ఇండియా కూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రైతుబజార్, రాయల్‌నగర్, సీతమ్మనగర్, ఎంఆర్‌పల్లిల్లో సిపిఐ అభ్యర్థి పి.మురళి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ తిరుపతిలో వేలాదిమంది పేదలకు ఆశ్రయం కల్పించి, 24 కాలనీలు నిర్మించి, ఇంటి స్థలాలు కల్పించడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేమన్నారు. టిటిడి నిధులు తిరుపతి అభివృద్ధికి కేటాయించేలా చేశామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని పోరాడి విజయం సాధించామన్నారు. తిరుపతిలో మౌలిక సదుపాయాల కల్పనకు, స్మార్ట్‌సిటీ అభివృద్ధికి నిరంతరం పోరాడుతూనే ఉన్నామన్నారు. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి పి.మురళిని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సిపిఐ అభ్యర్థి పి.మురళి మాట్లాడుతూ తిరుపతిలో కార్మికుల, 2 లో

2 లో

జెఇఇ టాపర్స్ వీరే..

తిరుపతి శ్రీ చైతన్య

నాగోల్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

ఎంజిఎం విద్యార్థి ఎ.వినయ్

దోమతెర కట్టు... దోమలు ఘట్టు..!

మలేరియా దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ రామనాధ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యాలయం నుండి రామకష్ణ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా వ్యాధి మనదేశంలో నిర్మూలన దశలో ఉందని, వ్యాధి వ్యాప్తి చెందకుండా అందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు వద్ధి చెందకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలన్నారు. దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. దోమతెర కట్టు... దోమలు ఘట్టు అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్ ,డీపీఎంఓ శ్రీనివాసరావు, డి ఐ ఓ శాంతకుమారి పాల్గొన్నారు. 6 లో

తిరుపతి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో...

రాజకీయాల్లో.. కను'మరుగు'

ఒకప్పుడు శాసించిన కుటుంబాలు
ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా
ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉద్ధండులు

రెడ్డివారి చెంగారెడ్డి



చదలవాడ క్రిష్ణమూర్తి

గల్లా అరుణకుమారి, జయదేవ్

ప్రజాశక్తి - తిరుపత బ్యూరో

ఒకప్పుడు దశాబ్దాల పాటు జిల్లా రాజకీయాలను శాసించారు.. రాష్ట్రంలో కీలక పాత్ర పోషించారు.. మంత్రులుగానూ, ఎంపిలుగానూ, స్పీకర్‌గానూ వ్యవహరించారు.. నేడు ఆ కుటుంబాలు రాజకీయాలకు దూరంగా ఉన్నాయి.. ప్రస్తుత రాజకీయాల్లో రాణించలేకనో, ఉన్న వ్యాపారాలు దెబ్బతింటాయనో, కుళ్లు రాజకీయాల్లో ఇమడలేకనో.. ఏమైనా కావచ్చు.. వారు దూరంగా ఉంటున్నారు. ఉమ్మడి జిల్లాలో పరిశీలిస్తే...తొలితరం రాజకీయాలు స్ఫూర్తిదాయకంగా ఉంటే, మధ్యతరం ఒకింత సేవా దృక్పథం ఉండేవి. మలితరం వచ్చేసరికి రాజకీయాల్లో ఇమడలేని పరిస్థితులు నెలకొన్నాయి. కోట్లకు పడగలెత్తినా 'కార్పొరేట్ల'దాసోహమంటేనే.... అందుకేనేమో ఒకప్పుడు రాజకీయాలను శాసించిన రాజకీయ కుటుంబాలు నేడు చాలా దూరంగా ఉంటున్నాయి. (సెంటర్‌స్ప్రెడ్‌లో)

(మొదటి పేజీ తరువాయి)

రౌడీయిజాన్ని రూపుమాపింది కమ్యూనిస్టులే..

పేదల సమస్యలపై నిత్యం పోరాడుతూ పలుమార్లు లాఠీ దెబ్బలను సైతం లెక్కచేయక అండగా నిలిచామన్నారు. తిరుపతి కార్పొరేషన్‌లో ఇంటిపన్ను, చెత్తపన్ను పెంచిన సందర్భంగా పలుమార్లు ఉద్యమించి, పలు కేసులు పెట్టించుకున్నామన్నారు. తిరుపతిలో పోటీచేస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు ఏనాడూ ప్రజా సమస్యలను పట్టించుకున్న దాఖలా లేదన్నారు. కాంట్రాక్టర్లు, భూకబ్జాల సంపాదనకే పరిమితి అయ్యారన్నారు. నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు టి.జనార్ధన్, సి.పెంచలయ్య, జె.విశ్వనాథ్, కె.రాధాక్రిష్ణ, సుబ్రమణ్యం, వేణు, బుజ్జి, విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టిటిడి ఈవో అభినందనలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి అభినందించారు. టిటిడి పరిపాలనా భవనంలో గురువారం టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి మెమెంటోలను బహూకరించి ఆశీర్వదించారు. జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, టిటిడి విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్‌రెడ్డి టిటిడి పాఠశాలలో మొదటిస్థానంలో నిలిచిన, 570 పైగా మార్కులు సాధించిన వారిని అభినందించారు. తిరుపతిలోని శ్రీ కోదండ రామస్వామి ఆంగ్ల ఉన్నత పాఠశాలలో ఆరుగురు, ఎస్వీ ఉన్నత పాఠశాల నుంచి నలుగురు, శ్రీ పద్మావతి బాలికోన్నత పాఠశాల నుంచి నలుగురు, శ్రీ గోవిందరాజస్వామి ఆంగ్ల ఉన్నత పాఠశాల, తిరుమల ఎస్వీ ఉన్నత పాఠశాల, శ్రీ కపిలేశ్వర స్వామి ఉన్నత పాఠశాల, ఎస్వీ ఓరియంటల్ ఉన్నత పాఠశాల, ఎస్వీ బధిర పాఠశాల, భీమవరంలోని ఎస్వీ బధిర పాఠశాల నుంచి ఒక్కో విద్యార్థి చొప్పున మొత్తం 20 మంది విద్యార్థులు ఈవోచేతుల మీదుగా మెమెంటోలు అందుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని పాఠశాలల్లో 2023 -2024 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 98 శాతం, తిరుపతిలోని ఎస్వీ బధిర పాఠశాల, భీమవరంలోని ఎస్వీ బధిర పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయని టీటీడీ విద్యాశాఖాధికారి డా. భాస్కర్ రెడ్డి తెలియజేశారు.

ఫారెన్ కరెన్సీ, విలువైన నాణేలను మార్చుకోవాలి

నవీన్‌కుమార్‌రెడ్డి, శ్రీవారి భక్తుడు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి భక్తులు సమర్పించిన రద్దుచేసిన 2వేల రూపాయల నోట్ల మార్పిడికి ఆర్‌బిఐ క్లియరెన్స్ ఇవ్వడంలో భక్తులతో పాటు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా చూపించిన చొరవ అభినందనీయమన్నారు. అలాగే శ్రీవారి భక్తులు సమర్పించే ఫారిన్ కరెన్సీ, విలువైన నాణేలను సైతం టిటిడి ఫైనాన్స్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆర్‌బిఐ ద్వారా మార్చుకుని శ్రీవారి భక్తుల సౌకర్యార్ధం సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీఎస్‌టిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2023, అక్టోబర్ 8వ తేదీ నుంచి 2024, మార్చి 22 వరకూ మొదటి విడతలో దాదాపు 3 కోట్ల 20 లక్షల రూపాయల విలువ చేసే 2వేల రూపాయల నోట్లను మార్పిడి చేయనున్నారు.

జెఈఈ మెయిన్స్‌లో శ్రీచైతన్య సత్తా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జేఈఈ మెయిన్స్-2024 ఫలితాలలో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో జాతీయస్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని ఆ విద్యా సంస్థల తిరుపతి జోన్ ఎ.జి.యం. బి.వి.ప్రసాద్ తెలిపారు. స్థానిక గాంధీ రోడ్డులోని ఆ సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో బి. హరికష్ణ నాయక్ 309 వ ర్యాంకు, పి. నిఖిల్ 333, వై.ఎల్ కుమార్ రెడ్డి 562, పి.యల్. కుషల్ 683, రోహిత్ 975 ఏ. ఉజ్వల్ కుమార్ 1042, మహితాచౌదరి 1087, ఎ.ప్రేమానంద రెడ్డి 1149, జి. యశ్వంత్ సాయి 1340, కె. జ్యోష్ణ 1540, ఎ.గణేష్ కుమార్ రెడ్డి 1826, పి. మహిత 1960, పి.శివ చరన్ 2216, యస్. సాహిత్య 3277 టి. వేనికా చౌదరి 4696, ఎ. తేజశ్విని 4704, టి.పవిత్ర 4930 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. దీనితో పాటు 31 మంది పదివేల లోపు ర్యాంకులు, అలాగే సుమారుగా 115 మంది విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక నీట్ - ఐఐఐటి లలో సీట్లు సాధించగలిగే ర్యాంకులు పొందారు. అలాగే జూన్ మొదటివారంలో జరిగే జెఈఈ - అడ్వాన్స్ పరీక్షకు 405 మంది అర్హత సాధించారు. రాబోవు అడ్వాన్స్ ఎగ్జామ్లోనూ ఉత్తమ ర్యాంకులు సాధిస్తారనే ధీమాను వ్యక్తపరిచారు. ఇంతటి ఉత్తమ ఫలితాల సాధన అనేది పటిష్ట ప్రణాళిక, అంకితభావం గల అధ్యాపకులు, పోటీపరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆబ్జెక్టివ్ మెటీరియల్స్, విద్యార్థుల కషి కారణమని డెరెక్టర్లు సుష్మశ్రీ, నాగేంద్రకుమార్ తెలియజేస్తూ, ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య డీన్లు కె.ఎల్.జి.ప్రసాద్, రామమోహనరావు, బి. సంపత్ కుమార్ పాల్గొన్నారు.

జేఈఈలో మెరిసిన నాగోలు యశ్వంత్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డి జేఈఈ మెయిన్స్ లో మెరిశాడు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు గురువారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డికి జాతీయ స్థాయిలో జనరల్ విభాగంలో 99.99 పర్సంటైల్ తో 253వ ర్యాంకు దక్కింది. యశ్వంత్ గణితంలో 100, భౌతికశాస్త్రంలో 99.51, రసాయన శాస్త్రంలో 99.94 పర్సంటేజ్ సాధించాడు. ఈ విద్యార్థి రాజమండ్రిలోని తిరుమల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు. యశ్వంత్ కుమార్ రెడ్డి తల్లి జి.ప్రవీణ పెళ్లకూరు మండల వ్యవసాయశాఖ అధికారిణిగా... తండ్రి నాగోలు సురేంద్రరెడ్డి తొట్టంబేడు మండల వ్యవసాయశాఖ అధికారిగా పని చేస్తున్నారు.

ఎంజీఎం విద్యార్థి ప్రతిభ

జేఈఈ మెయిన్స్‌లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం కళాశాల విద్యార్థి ఏ.వినయ్ విశేష ప్రతిభ కనబరిచాడు. వినయ్ 95.52 పర్సంటేజ్ సాధించాడు. సబ్జెక్టుల వారీగా చూస్తే గణితంలో 97.46, భౌతిక శాస్త్రంలో 96.37, రసాయన శాస్త్రంలో 87.57 పర్సంటేజ్ సాధించాడు. ఈ విద్యార్థిని కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్, ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, అధ్యాపక బందం అభినందించారు.

కమాండ్ కంట్రోల్ రూంలు పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ గా నియమితులైన అరవింద్ సాల్వే జిల్లా సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కమాండ్ కంట్రోల్ రూమ్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం, సి-విజిల్ తదితరాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. గురువారం పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే స్థానిక కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గాల మ్యాపులను పరిశీలించిన పిమ్మట ఎంసిఎంసి, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్ కంట్రోల్ రూం, సోషల్ మీడియా మానిటరింగ్ ను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం, హెల్ప్ లైన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును ఆరా తీయగా చేపట్టిన పలు చర్యలను మీడియా నోడల్ అధికారి బాల కొండయ్య అబ్జర్వర్‌కు వివరించారు. అబ్జర్వర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు చంద్ర శేఖర్, సంబంధిత నోడల్ అధికారులు దశరథ రామిరెడ్డి, సతీష్ ఉన్నారు.

సాధారణ పరిశీలకుల సెల్ నంబర్లు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకుల సెల్ నంబర్లను జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని ఎన్నికల సంబంధిత ఫిర్యాదులను ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకుల సెల్ నంబర్లు

తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సర్వేపల్లి, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరికి : కరీగౌడ సెల్ నంబర్: 9912340472

తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు ఉజ్వల్‌కుమార్ ఘోష్ సెల్ నంబర్: 07569909928.

చిత్తూరు పార్లమెంటరీ పరిధిలోని చంద్రగిరి, నగరి, జీడీనెల్లూరు సాధారణ పరిశీలకులు కైలాస్ వాంఖడే ఐఏఎస్ సెల్ నంబర్:09281448305

నామినేషన్ల స్క్రూటినీ పకడ్బందీగా నిర్వహించాలి

నామినేషన్ల స్క్రూట్నీ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు, రిటర్నింగ్ ఆఫీసర్స్ హ్యాండ్ బుక్ మేరకు సజావుగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత ఈఆర్ఓ లను, అధికారులను ఆదేశించారు. గురువారం న్యూఢిల్లీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రిటర్నింగ్ అధికారులు / అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల పరిశీలనపై సందేహ నివత్తి సెషన్ ను ఎమ్మెస్ టీమ్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ను ఎన్నికల కమీషన్ నిర్వహించగా విని అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్ఓ లతో జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన శుక్రవారం తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి, అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన నామినేషన్ల స్క్రూట్నీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) సతీమణి పులివర్తి సుధా రెడ్డి స్వతంత్ర అభ్యర్థితో పాటు నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లింది. సుధా రెడ్డికి ఇటీవల కాళ్లు ఫ్యాక్చర్ కావడంతో నడిచి వెళ్లలేక పోలీసులు ఆమె వాహనాన్ని ఎన్నికల అధికారి కార్యాలయం గేటు లోపలికి అనుమతించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కుమారుడు మోహిత్ రెడ్డి ఇద్దరు ఓ వాహనంలో నామినేషన్ వేసేందుకు కార్యాలయం వద్దకు వచ్చారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు అధికారి నిబంధనలకు విరుద్ధంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వాహనాన్ని ఎన్నికల అధికారి కార్యాలయంలోనికి అనుమతించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికల అధికారి కార్యాలయ ప్రాంగణంలో కొంతసేపు వేచి ఉండడం వల్ల వైసీపీకి చెందిన కొంతమంది యువకులు జెండాలు పట్టుకుని ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా చెవిరెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంలో టిడిపికి చెందిన ఎల్లప్ప అనే కార్యకర్త కూడా పులివర్తి నాని జిందాబాద్ అంటూ నినాదాలు చేశాడు. దీంతో వైసిపి అల్లరి మూకలు ఎల్లప్పపై రాళ్లు విసిరారు. ఎల్లప్ప వీపుకు రాళ్లు తగలడంతో టిడిపి కార్యకర్తలు చూసి ఆగ్రహించి అల్లరి మూకలను జెండాల కర్రలతో బెదిరిస్తూ తరుముకుంటూ ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు ఇంతలో పోలీసులు ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలను బెదిరించి చల్లాచెదురు చేశారు. వైసిపి అల్లరి మూకలు ఎన్నికల అధికారి కార్యాలయం ముందు నుండి పరుగులు తీశారు. ఇంతలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన వాహనాన్ని ఎన్నికల అధికారి కార్యాలయంలో నుంచి బయటకు వస్తుండగా టిడిపికి చెందిన కార్యకర్తలు అభిమానులు జై నాని, జై తెలుగుదేశం అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి కారును ఎన్నికల అధికారి కార్యాలయం ప్రాంగణంలోకి నిబంధనలకు విరుద్ధంగా ఎలా అనుమతిస్తారని పోలీసులను ప్రశ్నించారు. యూనివర్సిటీ పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదూ రాలేదని, కేసు నమోదు చేయలేదని సీఐ మురళీమోహన్ తెలిపారు.

సంజీవయ్య నామినేషన్‌లో బాహాబాహీ

చెప్పు చూపించుకున్న వైసిపి శ్రేణులు

వైసిపి అభ్యర్థి కిలివేటి సంజీవయ్య నామినేషన్ కార్యక్రమంలో ప్రచార రథంపై బహిరంగంగానే వైసిపి నేతలు బాహాబాహీ తలపడ్డారు. తేల్చుకుందాం రా అంటూ తొడగొట్టి సవాల్ విసురుకుంటూ, ఒకానొక దశలో చెప్పు చూపించుకున్నారు. అభ్యర్థి సంజీవయ్య ఎవరికీ సర్దిచెప్పలేక తల పట్టుకోవడం గమనార్హం. వివరాలిలా ఉన్నాయి.

గురువారం ఎంఎల్ఎ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య వైసిపి అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు సూళ్లూరుపేటకు వెళ్లిన సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు కళత్తూరు శేఖర్‌రెడ్డి ప్రచారరథం పైకిఎక్కాడు. ఎన్‌డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ప్రచార రథం దిగాలని కళత్తూరు శేఖర్‌రెడ్డిని కసురుకోవడంతో వివాదం మొదలయ్యింది. అవమానంతో ఊగిపోయిన కళత్తూరు శేఖర్‌రెడ్డి చెప్పు చూపించి, నువ్వా, నేనా తేల్చుకుందాం రా అంటూ దూషిస్తూ తొడకొట్టి సవాల్ విసిరారు. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతల మధ్య గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఎన్నికల వేళ ఇలా నాయకుల మధ్య వివాదం తారాస్థాయికి చేరడంతో ఎన్నికల బరిలో ఉన్న కిలివేటి సంజీవయ్యకు తలనొప్పిగా మారింది. తెరముందు అంతా నేనే అంటూ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వ్యవహార శైలి ఉంటుందని, కీలక నేతలను పార్టీకి దూరం చేసేలా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గతంలో సంజీవయ్యకు సత్యనారాయణరెడ్డికి మధ్య మనస్పర్ధలు ఉన్నాయి. హైకమాండ్ దృష్టిలో విధేయుడుగా ఉంటూ నియోజకవర్గంలో పార్టీని అభాసుపాలు చేస్తూ, సంజీవయ్యకు చెడ్డపేరు తెస్తూ అనుకూల శత్రువుగా వ్యవహరిస్తున్నారని చర్చ నడుస్తోంది. అసలు సత్యనారాయణరెడ్డి పార్టీకి విధేయుడా, కాదా అనే చర్చ గురువారం నామినేషన్ గొడవ సందర్భంగా మారోసారి శ్రేణుల్లో చర్చనీయాంశమయ్యింది.

సూళ్లూరుపేటలో..

'రామకృష్ణారెడ్డిని గెలిపించుకుందాం'

ప్రజాశక్తి - బాలాయపల్లి : బాధ్యతగా పనిచేసి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కురుకుండ్ల రామకృష్ణారెడ్డి గెలిపించుకుందామని మాజీ ఎంపీపీ సింగంశెట్టి భాస్కరరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోటంబెడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమం మండల కన్వీనర్ రాయి మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. డిగ్రీ చదివి ఉద్యోగం లేక నిరుద్యోగంగా ఉన్న ప్రతి ఒక్కరికి నిరుద్యోగభృతి అందజేయడం జరుగుతున్నారు. పల్లెల్లో ఉన్న ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేసే కురుగొండ్ల రామకృష్ణకి ఓట్లు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాయి సత్యమ నాయుడు, కూరపాటి రామచంద్ర నాయుడు, కూను శ్రీహరి, కాటంబేడు ఎంపీటీసీ వేళ్ళ సురేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహ నాయుడు పాల్గొన్నారు.

'అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలి'

ప్రజాశక్తి - ఓజిలి: సంక్షేమం కావాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని టిడిపి సీనియర్ నాయకులు బచ్చల రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బట్టకనుపూరు గ్రామంలో టిడిపి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారని వైసీపీ పాలనలో ఏపీకి ఒక్క పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలి వెళ్లిపోయాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు మేలు చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడుని తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలి ఓటర్లకు అభ్యర్థించారు. రామిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ధర్మశెట్టి ధనంజయ , కనుపూరు అప్పయ్య, పారి సుబ్బయ్య, మంగళపూరి రవీంద్ర పాల్గొన్నారు.

అశ్వవాహనంపై ఊరేగిన కోదండ రాముడు

ప్రజాశక్తి-తవణంపల్లి : మండలంలోని అరగొండ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా గురువారం కోదండ రాముడు అశ్వవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమానికి కొనరాజు కాలువ ఏ గొల్లపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేసి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి- పూతలపట్టు: మండలం నయనంపల్లికి చెందిన జయరామ్ నాయుడు తన సొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై అమ్మవారిపల్లి గ్రామానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. అమ్మగారి పల్లి వద్ద రోడ్డు దాటుతుండగా పీలేరు వైపు నుండి చిత్తూరు వైపు వెళు తున్న తమిళనాడుకు చెందిన కారు అతి వేగంగా వచ్చి జయరాం నాయుడు వెళ్తున్న వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మరణించిన జయరాం నాయుడు

టిడిపి క్లస్టర్ సమావేశం

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇంచార్జలతో సమావేశం మాజీ మంత్ర అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల విషయంలో వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. చీకటి ఒప్పందాలతో ఎన్ఆర్సి సిఏఏ బిల్లులకు మద్దతు తెలిపింది వైసిఎ ఎంపీలు కాదా అని ప్రశ్నించారు. ఆ బిల్లులకు వ్యతిరేకంగా రోడ్లపై చేసిన నిరసనలకు మద్దతుగా నిలిచింది టిడిపి అన్నారు. వైసిపి ప్రభుత్వంలో మైనారిటీలకు జరిగిన మోసాన్ని అందరికీ గుర్తు ఉన్నాయని, రాష్ట్ర ప్రయోజనాల కొరకే ఎన్‌డిఏ కూటమిని గెలిపించుకోవాలన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకొని అందరు సమన్వయంతో పనిచేయాలని, ఈ 15రోజులు చాలా బాధ్యతతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జలు సోమశేఖర గౌడ్, ప్రతాప కుమార్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జిలో శివారెడ్డి, శీనప్ప,బాలాజీ, రహీం, శివరామిరెడ్డి, గిరిధర గోపాల్, హరిబాబు, దేవేంద్ర రెడ్డి, జయసింహ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం..

జనసేన నేత దయారాం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుందామని జనసేన నేత దయారాం పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం నగరంలోని 29వ డివిజన్ పరిధిలోని రెడ్‌క్రాస్ స్ట్రీట్, అబ్దుల్ కలాం స్ట్రీట్, మేసానికల్ గ్రౌండ్ విధుల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జి నాగరాజు, బీజేపీ నేతలు చిట్టిబాబు, రామమూర్తి, టిడిపి నేతలు వైవి రాజేశ్వరి, రాణి, వరలక్ష్మి, టీ.నరేష్, వినోద్, మిట్టూరు అత్తు, షణ్ముగం, గిరి, వినయకత్, రాజశేఖర్ రెడ్డి, రేవతి, అను, లీలావతి, సబిత, వనజ, కల్పన, హరిత తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

ప్రజాశక్తి- గంగవరం

మండలం సాయిగార్డెన్ సిటిలో ఉంటున్న శాంతారామ్, అతని భార్య, కోడలు, మనుమడుతో పాటు ఉంటున్నారు. వారు బుధవారం రాత్రి మొదటి అంతస్తులో పడుకున్నారు. ఉదయం 5 గంటకు కిందికి వచ్చి చూస్తే ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. చుట్టూపక్కల వారు పోలీసులకు సమాచరం ఇవ్వడంతో గంగవరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు 120 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2 వేల నగదు చోరీ జరిగినట్లు బాధితులు తెలిపారు.

రూ.85వేలు అపరాధ రుసుం వసూలు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని నలుగురు వ్యక్తులు పోలీసు, రెవెన్యూ బైండోవర్లో ఉన్నా తిరిగి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉండడంతో ఐదుగురిని తహశీల్దార్ ఎదుట హాజరు పరిచి వారి వద్ద నుండి రూ.85 వేల రూపాయల జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాకు జమచేసినట్లు ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు. సదరు వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరించి పంపినట్టు తెలిపారు.

చిలమత్తూరులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి- నాయుడుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు మద్దతుగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, చిలమత్తూరు సర్పంచ్ సిహెచ్ కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చిలమత్తూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతిగడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చిలమత్తూరు పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మే నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థి కెలివేటి సంజీవయ్య, తిరుపతి పార్లమెంటరీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు రాణెమ్మ, సురేష్, వెంకటేశ్వర్లు, అనిల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలవాలని

అలిపిరిలో టెంకాయలు కొట్టిన వైసీపీ నాయకులు

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా అఖండ మెజారిటీతో గెలుపొందాలని గురువారం మంగళంకు చెందిన వైసిపి నాయకులు తుంటి సుధా యాదవ్ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద 501 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చెవిరెడ్డి కుటుంబానికి ప్రజలు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ అధికారం చేపట్టేలా ప్రజలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల నగర్ గ్రామపంచాయతీ వైసీపీ బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు, అధ్యక్షులు రమేష్, వార్డు సభ్యులు శ్రీరాములు, ప్రదీప్, శ్రావణ్, రాఘవులు, ప్రసాద్, చెవులు, మణికంఠ, మురగ, నాగరాజు, డిల్లిప్రసాద్, సాయి, యశ్వంత్, రాజేష్, కార్తీక్, వినయ్, మస్తాన్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: TIRUPATI

I.A. No. 43 /2022, O.S. No. 292 /2003

M. Dhanalakshmamma and others ...Petitioners /Plaintiff

Vs.

Mathala Bavaji @ Gangaiah @ Munaswamy (died) and others ...Respondents /Defendants

NOTICE TO RESPONDENTS 49, 50, 53 AND 55

49) Mathala Indranamma W/o Cheeralaiah, residing at Vedhanthapuram Village, Avilala Post, Tirupati Rural mandal, Tirupati District.

50) Mathala DeviW/o late Sreenivasulu, residing at Vedhanthapuram Village, Avilala Post, Tirupati Rural mandal, Tirupati District.

53) Mathala Valliamma W/o M. Venkatesulu, residing at Vedhanthapuram Village, Avilala Post, Tirupati Rural mandal, Tirupati District.

55) Mathala Hemavathi D/o late M. Venkatesulu, residing at Vedhanthapuram Village, Avilala Post, Tirupati Rural mandal, Tirupati District.

Please take notice that the above case is posted to 01.05.2024 for your appearance before the above court. If you fail to appear before the above said court on 01.05.2024 at 10.30 a.m., the matter will be decided in your absence.

Hearing date: 01.05.2024

B.NARAHARI REDDY

ADVOCATE, TIRUPATI.

శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

O.S.No.88/2018

పఠాన్ షుకృల్లాఖాన్ ...వాది

వర్సస్

ఆకుల బేబి మరియు ఇతరులు ...ప్రతివాదులు

టు

D-2: ఆకుల శ్రీనివాస చైతన్య, తండ్రి, లేట్ ఎ.యస్.వేణుగోపాల్,

D-3: ఆకుల మానస శోభిత, తండ్రి లేట్ ఎ.యస్.వేణుగోపాల్, డోర్ నెం.6-7-581, శ్రీపురంకాలనీ, హరేరామ హరేకృష్ణ రోడ్డు, తిరుపతి టౌన్, తిరుపతి జిల్లా.

ప్రతివాదులకు సమన్లు

వాది పఠాన్ షుకృల్లాఖాన్ ప్రతివాదులు ఆకుల బేబి మరియు ఇతరుల మీద రూ॥8,58,665/- లకు బాకీ నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. అందుకు రెండవ మరియు మూడవ ప్రతివదులకు కోర్టు సమన్లు కోర్టు ద్వారాను మరియు పోస్టుద్వారాను జారీకానందున ప్రత్యేమ్నాయ సర్వీసు నిమిత్తం 29.04.2024తేదీన ఉదయం 10:30 ని॥లకు సదరు ప్రతివాదులు పై కోర్టులో హాజరై తమయొక్క అభ్యర్థనలను నేరుగాగానీ లేక అడ్వకేట్‌ద్వారా గానీ తెలుపుకొనవచ్చును. అట్లు లేని యెడల సదరు ప్రతివాదుల పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు

కాయం సుధాకర్ రెడ్డి

అడ్వకేట్, శ్రీకాళహిస్తి

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: NAGARI

O.S.NO.170/2022

C.Subramanyam Reddy ...Plaintiff

Vs

Smt. M.Leelavathi and Others ...Defendants

Suit Summons to the Defendant

No: 1,2 and 3

D1: Smt. M. Leelavathi, W/o. Late M.Siddaiah,

D2: B. Manjula D/o M. Siddaiah,

D3: M. Sridhar Babu, S/o. M.Siddaiah All are residing at D.No.19-12-655, Bairagipetteda, Tirupati

Please take notice that the above case filed against you and case is posted to 03.05.2024 for your appearance you shall appear on 3.05.2024 at 10:30 am in person or by advocate, if you failed to do so the case will be decided in your absence.

P. Munireddy

Advocate for Plaintiff

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
శుక్రవారం
25 ఏప్రిల్ 2024

వైసీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి గురువారం సాయంత్రం స్థానిక 35వ డివిజన్, 108, 109, 110, 111 పోలింగ్ బూత్ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్కాకుల దినేష్ రాయల్ ఆధ్వర్యంలో.. ఇంటింటా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన అభినయ్‌ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రారెడ్డి, మల్లంగుంట కరుణాకర రెడ్డి,చందు రాయల్, కిషోర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, గౌతమ్, గౌతం ఎస్కే నాయుడు, మాధురి, పద్మ, కృపావతి, ముని లక్ష్మి, సేతుపతి, మణికంఠ, ఉమా, గయంత్, పాల్గొన్నారు.

అట్టహాసంగా రామచంద్ర యాదవ్ నామినేషన్

ప్రజాశక్తి- పుంగనూరు: జెండా, అజెండా లేని పార్టీల ప్రధాన అజెండా అంతా ప్రజాధనాన్ని దోచుకోవడం తప్పితే మరొకటి లేదని బిసివైపి వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీవై పార్టీ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు నాలుగు ఐదు క్రేన్లతో ప్రధాన కూడలిలలో భారీ పూల దండలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక గోకుల్ సర్కిల్లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి, టిడిపి కానీ పార్టీలు దొందుదొందేనని వారి వైఖరులపై ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో నిరుద్యోగుల సమస్యలు, పారిశ్రామికంగా కానీ, యువత బాగు కోసం ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని ఇలాంటి వారు ఎమ్మెల్యేగా పోటీ చేసే అర్హత కూడా లేదన్నారు. ఇప్పటికే మూడు పర్యాయాల అవకాశమిచ్చారని ఇంకా వారికి పదవులు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని ప్రజలందరూ మేల్కొని రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీసీవై పార్టీని గెలిపిస్తే ప్రతి ఇంటికి ఒక పాడి ఆవు, నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, ఒక్క ఏడాదిలో 15వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పారిశ్రామికంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో పాడిరంగంపై ఆధారపడిన రైతులను దోచుకుంటున్న ఘనత కూడా ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ ఐదేళ్లు వైసిపి చేపట్టిన దౌర్జన్యకాండ, భూకబ్జాలు, భూములు, ఇసుక మాఫియాలను ప్రజలు గమనించారని వీటన్నింటినీ గుర్తుపెట్టుకుని ప్రజలు తగిన గుణపాఠం వారికి చెప్పాలన్నారు. ర్యాలీలో మాజీ ఏఎంసి చైర్మన్ హరినాథ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చనకంటి సాంబమూర్తి పాల్గొన్నారు.

బోడే రామచంద్ర యాదవ్ నామినేషన్ ర్యాలీకి తరలి వచ్చిన జనసమూహం

చిత్తూరు అభివృద్ధే లక్ష్యం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఎన్నడూ లేని విధంగా చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక మ్యానిఫెస్టోతో 2024 ఎన్నికల్లో చిత్తూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురజాల జగన్మోహన్ 24వ తేదీ బుధవారం వేలాది మందితో చిత్తూరులో భారీర్యాలీ నిర్వహించి తన సత్తాఏమిటో ప్రత్యర్థులకు తెలియజేశారు. ఎన్నడూ లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో భారీ జనసమీకరణతో తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావులు టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నేతలతో నామినేషన్ దాఖలు చేశారు.

చిత్తూరు నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్న జగన్మోహన్ చిత్తూరు అభివృద్ధిపై స్పష్టమైన హామీలు ఓటర్లను ఆకట్టుకుంటున్నాయి. సురక్షితమైన చిత్తూరు లక్ష్యమంటున్నారు. జిల్లా కేంద్రంలో యూనివర్శిటీ ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పారిశ్రామిక హబ్, తాగునీటికి శాశ్వత పరిష్కారం, ఎన్ఆర్ఐల సహకారంతో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కృషి చేయనున్నట్లు గురజాల జగన్మోహన్ తెలిపారు. అధిక వర్షాల సందర్భంగా ముంపుకు గురౌతున్న నీవానది పరివాహక ప్రాంతాల్లో ప్రజల రక్షణ కోసం కాజూరు నుంచి కట్టమంచి వరకు నీవానదికి ఇరువైపుల ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం విజయం సాధించిన తరువాత సూపర్ సిక్స్ పథకాలతో పాటు చిత్తూరు అబివృద్ధి కోసం తాను విడుదల చేసిన మ్యానిఫెస్టో అమలు చేయనున్నట్లు గురజాల తెలియజేశారు. గురజల జగన్మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, గత ఐదేళ్ళకు ముందు టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మినహా వైసిపి హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఐదేళ్ళ కాలంలో అరాచక పాలన, మైనింగ్, ఇసుక, డ్రగ్స్ మాఫియా పాలన సాగిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చి తాను ఎంఎల్ఏగా గెలిచిన వెంటనే అరాచకాలకు అడ్డుకట్ట వేసి చిత్తూరు అభివృద్ధే లక్ష్యంగా చిత్తూరు నియోజకవర్గ వాసుల జీవణ ప్రమాణాల్లో మార్పు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేయనున్నట్లు చిత్తూరు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ చిత్తూరు నియోజవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు.

చిత్తూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి గురజల జగన్మోహన్

ముగిసిన నామినేషన్ల పర్వం

నేదురుమల్లి నామినేషన్



వెంకటగరిలో నేదురుమల్లి...

ప్రజాశక్తి- వెంకటగిరి: వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి గురువారం నామినేషన్ అట్టహాసంగా దాఖలు చేశారు. స్థానిక నేదురుమల్లి భవన్ నుంచి క్రాస్ రోడ్డు మీదుగా ఎన్‌జేఆర్ సర్కిల్ వరకు అడుగడుగునా నేదురుమల్లికి అపూర్వ స్వాగతం లభించింది. తిరుపతి ఎంపి అభ్యర్థి ఎం.గురుమూర్తి, వైసిపి కేంద్ర పాలక మండలి సభ్యుడు ధనంజయరెడ్డి, పలువురు ప్రజప్రతినిధులతో ప్రజలకు అభివాదం చేస్తూ నేదురుమల్లి ముందుకుసాగారు. కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ బొలగల మస్తాన్‌యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ నక్క భానుప్రియ, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ దొంతు శారద, రాయి దేవిక చౌదరి పాల్గొన్నారు.

27 మంది అభ్యర్థులు..44 నామినేషన్లు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి 27మంది అభ్యర్థులు 44 నామినేషన్లను దాఖలు చేశారు. ఈనెల 18వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఈ క్రమంలో 27 మంది అభ్యర్థులు 44 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన, అనంతరం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుందని ఆర్వో తెలిపారు. ఆఖరి రోజు వీసీకే పార్టీ తరఫున పులి పుష్పలత నామినేషన్ దాఖలు చేశారు.

21 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

గూడూరు టౌన్: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. గూడూరు అసెంబ్లీ నియోజక వర్గానికి 21 మంది అభ్యర్థులు, 35 నామినేషన్లు దాఖలు చేశారు. అందులో టిడిపి తరఫున ఎనిమిది నామినేషన్లు, వైసీపీ తరఫున నాలుగు నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు గూడూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో 10 నామినేషన్లు వేశారు. శుక్రవారం నుండి నామినేషన్లు పరిశీలనా జరుగుతుందని రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ వెల్లడించారు.

గూడూరులో...

గాలి భానుప్రకాష్ మూడో సెట్

పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ తరఫున పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు బలపరుస్తూ పుత్తూరు పట్టణ టీడీపీ నాయకులతో కలిసి నగరి ఎమ్మార్వో కార్యాలయంలో మూడో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. పుత్తూరు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ డిఎన్.ఏలుమలై ఏ.అమ్ములు, పుత్తూరు పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్.ధనపాల్, మీడియా కోఆర్డినేటర్ డిజి.ధనపాల్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరఫున రమేష్ బాబు గురువారం రెండో సెట్టు నామినేషన్ దాఖుల చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ నామినేషన్ పత్రాన్ని అందించారు. అదేవిధంగా వివిధ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు చివరి రోజు12 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌లో తెలిపారు.

చిత్తూరులో దాడి మున్నా

స్వతంత్ర అభ్యర్థిగా వైసిపి రెబల్ దాడి మున్నా

చిత్తూరుఅర్బన్: పార్టీలు, కులాలు, మతాలకతీతంగా ప్రజలు ఓట్లు వేసి తనను గెలిపించాలని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి రియాజ్ బాష అలియాస్ దాడి మున్నా విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా దాడి మున్నా బరిలో దిగుతున్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుకు అందజేశారు.

రాజ 'కీ'యాల్లో కను 'మరుగు'

ఒకప్పుడు శాసించిన కుటుంబాలు
ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా
ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉద్ధండులు

ప్రజాశక్తి - తిరుపత బ్యూరో

ఒకటో తరం రాజకీయ నాయకులుగా ఉన్న పాటూరు రాజగోపాలనాయుడు, రెడ్డివారి నాదమునిరెడ్డి, ఎన్జీ రంగా (గోగినేని రంగనాయకులు) ఈ జిల్లాలో కీలకమైన నాయకులుగా ఉన్నారు. స్వతంత్ర పోరాట యోధులు కూడా. పాటూరు రాజగోపాలనాయుడు, ఎన్జీరంగా చిత్తూరు ఎంపిలుగానూ, రెడ్డివారి నాదమునిరెడ్డి తిరుపతి ఎంఎల్ఏగానూ ఉన్నారు. పాటూరు రాజగోపాలనాయుడు కుమార్తె 1989లో చంద్రగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలిచారు. ఆ తరువాత 1999, 2004, 2009లో ఎంఎల్ఏగా గెలుపొందారు. 2014లో పోటీచేసి ఓడిపోవడంతో రాజకీయాలకు దూరమయ్యారు. వైఎస్ఆర్, రోశయ్య క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. ఆమె తనయుడు గల్లా గల్లా జయదేవ్ 2014, 2019ల్లో గుంటూరు ఎంపిగా ఉన్నారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ అమరరాజా పరిశ్రమలను చూసుకుంటున్నారు. రెడ్డివారి నాదమునిరెడ్డి చంద్రగిరి తాలూకా సమితి ప్రెసిడెంట్‌గా ఉన్నారు. 1955, 62ల్లో రెండు దఫాలు తిరుపతి ఎంఎల్ఏగా ఇండియన్ కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన కొడుకు రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి 1999లో పుత్తూరు నుంచి పోటీచేసి ఎంఎల్ఏగా గెలుపొందారు. ప్రస్తుతం ఆ కుటుంబం రాజకీయాల్లో లేరు. ఆచార్య ఎన్జీరంగ చిత్తూరు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎంపిగా గెలుపొందారు. 1967, 1978ల్లో అగరాల ఈశ్వర్‌రెడ్డి తిరుపతి ఎంఎల్ఏగా గెలుపొంది, స్పీకర్‌గా ఉన్నారు.

ద్వితీయశ్రేణి నాయకులుగా గల్లా అరుణకుమారి, ఆర్.చెంగారెడ్డి, ఎన్.శివప్రసాద్, మబ్బురామిరెడ్డి, గుమ్మడి కుతూహలమ్మ, జ్ఞానేంద్రరెడ్డి, సికెబాబు, చదలవాడ క్రిష్ణమూర్తి, డికె ఆదికేశవులు నాయుడు, దుర్గా రామకృష్ణ, ఎన్పీ ఝాన్సీలక్ష్మి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కీలకంగా వ్యవహరించారు. నగరి అడ్డాగా రాజ్యమేలాడు ఆర్.చెంగారెడ్డి. తమ్ముడు రాజమన్నార్ రెడ్డి కీలకంగా వ్యవహరించేవారు. నింద్ర మండలం కొప్పేడులో చెంగారెడ్డి 15 ఏళ్లపాటు సర్పంచిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 1978, 85, 89, 99, 2004లో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏగా ఉన్నారు. మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా వైఎస్ఆర్ హయాంలో ఉన్నారు. మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి క్యాబినెట్‌లోనూ మంత్రిగా ఉన్నారు. కూతురు ఇందిర ప్రియదర్శిని రాజకీయాల్లో రాణించలేకపోయింది. గుమ్మడి కుతూహలమ్మ ప్రకాశం జిల్లా కందుకూరు వాస్తవ్యురాలు. జీడీనెల్లూరు మండలం వేపంజేరి అత్తారిల్లు. 1980, 83ల్లో చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నారు. 1991, 97ల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. పిసిసి, ఎఐసిసి సభ్యులుగా ఉన్నారు. వైఎస్ఆర్ హయాంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 1985, 89, 99, 2004, 2009ల్లో ఎంఎల్ఏగా గెలుపొందారు. కొడుకు హరిక్రిష్ణ గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. నారమల్లి శివప్రసాద్ సినీ రంగంలో ఉన్నారు. చంద్రబాబు నాయుడు సొంతూరైన నారావారిపల్లి పక్కూరు అనంత గుర్రప్పగారిపల్లి వాస్తవ్యుడు. డాక్టర్ చదివారు. చంద్రబాబు నాయుడు సన్నిహితుడు కావడంతో రాజకీయాల్లో రాణించారు. 1999లో సత్యవేడులో టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు. 2002లో పౌరసంబంధాల శాఖ మంత్రిగా పనిచేశారు. చిత్తూరు ఎంపిగా 2009, 2014లో ఉన్నారు. మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి. సొంతూరు పెనుమూరు. 1989-91, 1991-96 మధ్యకాలంలో చిత్తూరు ఎంపిగా ఉన్నారు. ఆ తరువాత టిడిపి చేతిలో ఓడిపోయారు. సికెబాబు 1989 నుంచి చిత్తూరును శాసించారు. నాలుగు దఫాలు ఎంఎల్ఏగా ఉన్నారు. ఆ తరువాత సీటు ఆశించినప్పటికీ దక్కకుండానే ఉంది. ప్రస్తుతం టిడిపి అభ్యర్థికి మద్దతు ప్రకటించి పనిచేస్తున్నారు. చిత్తూరుకు చెందిన 1984-89 మధ్యలో ఎన్పి ఝాన్సీలక్ష్మి ఎంపిగా ఉన్నారు. ఆమె వారసులుగా ఆమె కుమార్తె ఎన్పి దుర్గా రామకృష్ణ కొన్నాళ్లు రాజకీయాల్లో రాణించారు. చదలవాడ క్రిష్ణమూర్తి నాయుడుపేట నుంచి వలసొచ్చి తిరుపతిలో సెటిలయ్యారు. నాయుడుపేటలో సర్పంచిగా పదేళ్లపాటు ఉన్నారు. 1999 లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. 2014లో టిటిడి బోర్డు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం తిరుపతిలో వ్యాపారాలు చేసుకుంటున్నారు. మబ్బు రామిరెడ్డి 1985-89ల్లో తిరుపతి ఎంఎల్ఏగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన పెద్ద కొడుకు మబ్బు దేవ నారాయణరెడ్డి క్రియాశీలకంగా టిడిపిలో ఉన్నారు.



అగరాల ఈశ్వర్ రెడ్డి



పాటూరు రాజగోపాల నాయుడు



రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి

మబ్బురామిరెడ్డి



జ్ఞానేంద్రరెడ్డి

సికె బాబు



గుమ్మడి కుతూహలమ్మ

దుర్గా రామకృష్ణ

ఎన్.శివప్రసాద్

సైకిల్ ఎక్కి ప్రచారం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ గురువారం సైకిల్ ఎక్కి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం మండలంలోని తగ్గువారిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ సైకిల్ ఎక్కి సైకిల్‌కు ఓటేసి గెలిపించాలని ప్రచార చేశారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తి, రేణిగుంట మండలాలకు చెందిన పలువురు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో తన విజయానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో శ్రీకాళహస్తి మండలం గొల్లపల్లి నుంచి భూపతి, శివ కుమార్, భాస్కర్, అరుణాచలం, రాజశేఖర్, వెంకటరమణ, బాబు, జానకి రామ్, రాజా, వేంకటాద్రి, వెంకటేష్, మునస్వామి, ప్రసాద్ తో పాటు సుమారు 50 మంది ఉన్నారు. ఇక రేణిగుంట పట్టణం నుంచి వైసీపీ వార్డు సభ్యుడు జగన్, ఆయన సతీమణి విజయలక్ష్మితో పాటు సుమారు 50 మంది టీడీపీలో చేరారు.

మైనార్టీల భద్రత
టిడిపితోనే...

టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ముస్లిం, మైనారిటీల భద్రత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ మహమ్మదీయులకు హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గురువారం చిత్తూరులోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ నివాసంలో హర్ ముస్లిం టిడిపి-జనసేన కే సాత్ అనే ముస్లిం మైనారిటీలకు సంబంధించిన మినీ మ్యేనిఫెస్టోను ఆవిష్కరించారు. అనంతరం దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగానికి అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నాలుగు శాతం రిజర్వేషన్లన్ను కల్పించి వారి ఉన్నతికి పాటు పడ్డారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా మహమ్మదీల రక్షణకు అన్ని చర్యలు తీసుకొన్న విషయాన్ని ముస్లిం సమాజం గుర్తించాలని సూచించారు. కొన్ని రాజకీయ పార్టీలు చేసే అసత్య ఆరోపణలను మహమ్మదీయులు పరిగణలోకి తీసుకోకూడదని తెలియజేశారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి పాటుపడతామని, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తామని దగ్గుమళ్ళ ఈ సందర్భంగా తెలిపారు. గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలను అన్ని రకాల ఆదుకునేందుకే తాము మ్యేనిఫెస్టోను ఆవిష్కరించినట్లు తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహమ్మదీయులకు దుల్హన్ పథకం, ముస్లిం కార్పొరేషన్లను, అర్హులైన ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం, నూరు భాష ఫెడరేషన్‌కు ప్రతి సంవత్సరం 100 కోట్ల కేటాయింపు, హజ్‌హౌస్ నిర్మాణం, విదేశీ విద్యా పథకాన్ని అమలుపరచడం, సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలను ఐదు లక్ష వరకు ఇస్లామిక్ బ్యాంకు విధానంలో మంజూరు చేయడం, మసీదులు షాదీ కానాల పునర్నిర్మాణానికి నిధులు కేటాయింపు, ముస్లిం సంక్షేమం కోసం బడ్జెట్లో ఏటా వెయ్యి నుండి 1500 కోట్లు వరకు కేటాయిడం, రాజకీయాలలో ప్రాధాన్యత ఇచ్చి మహమ్మదీయులకు టిడిపి అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థన గెలిపించే బాధ్యతను తీసుకోవాలని గురజాల కోరారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ మొదటి నుంచి కూడా తాము తెలుగుదేశం పార్టీ వెంటే ఉన్నామని, ఇప్పుడు కూడా టిడిపిని గెలిపించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఏఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జనసేన నేత ఆరీఫ్, టిడిపి మైనారిటీ నాయకులు షంషీర్, ఆత్తూ బాయ్, జిలానీ, జాఫర్, అన్సర్, గౌస్ బకాష్, మహబూబ్ బాషా, సర్దార్, మున్నా, షరీఫ్, రిజ్వాన్, ఉస్మాన్, కుయా, హకీమ్ గౌష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి మైనారిటీ నేత

చిత్తూరు నగరంలోని 34వ డివిజన్‌కు చెందిన అబ్దుల్ మాలిక్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు గురువారం నగరంలోని బీవీ రెడ్డి కాలనీలో గురజాల జగన్మోహన్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం నందు నగరి, జి.డి. నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ కైలాశ్ వాంఖడే, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ ఎండి షాదిక్ అలం పోలీసు అబ్జర్వర్ అమ్రిత్ రాజ్, జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు, డిఆర్వో బి.పుల్లయ్యలతో కలసి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా నోడల్ ఆఫీసర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో కంట్రో రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 1771 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. 1266 లొకేషన్స్ ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, వీడియో కవరేజీ, సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరుగుతుందని తెలిపారు. 425 క్రిటికల్ కేంద్రాలలో బయట, లోపల వీడియో కవరేజ్, వెబ్ క్యాస్టింగ్ సూక్ష్మ పరిశీలకులు ఉంటారని తెలిపారు. సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిఎస్‌టి టీమ్స్ ఏర్పాటు చేసి వారికి ట్రైనింగ్ ఇచ్చి ఇప్పటికే వారి పరిధిలోని 24గంటలు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తనిఖీ సమయంలో వివిధ రకాల వస్తువులు, మద్యం, నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి చిత్తూరు జిల్లాలోకి వచ్చే సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. మే 13న పోలింగ్ రోజు విధులు నిర్వహించే పిఒలు, ఎపిఒలు, ఓపిఒలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, మే నెల మొదటి వారంలో రెండో విడత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి సాయంత్రాని కల్లా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల చేరుకుంటారని తెలిపారు. రూ.50 వేల నుండి పది లక్షలు నగదు పట్టుబడితే ట్రెజరీ పంపడం జరుగుతుందని, రూ.10లక్షలపైబడితే ఇంకమ్ టాక్స్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడా యంసిసి వైలేషన్ కాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల జనరల్ పరిశీలకులకు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాట్లును, పోలీస్‌శాఖ ద్వారా అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఎన్నికలకు గట్టి పోలీసు బందోబస్తు నియమించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే డైరెక్ట్‌గా ఫోన్ ద్వారా పరిశీలకుల కు తెలపవచ్చునని, అదే విధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 6గంటల వరకు చిత్తూరు ఆర్అండ్‌బి అతిథి గృహం వద్దకు వచ్చి అర్జీలు ద్వారా కూడా సమస్యలను తెలపవచ్చునని అబ్జర్వర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుల నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, డిఎస్పీ, లాఅండ్ఆర్డర్ నోడల్ ఆఫీసర్ శరవన్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, యంసిసి నోడల్ ఆఫీసర్ మురళీకృష్ణ, గుణశేఖర్ రెడ్డి, ఇన్కమ్ టాక్స్ జిఎస్టి, సిఎస్‌టి, ఎక్సైజ్ అధికారులు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, సి-విజిల్ యాప్ నోడల్ ఆఫీసర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో పవిత్ర రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి గురువారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్‌కుమార్ రెడ్డి, రమణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బత్తి శెట్టి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో రాయలసీమ ప్రతిభ

సర్టిఫికెట్లు అందజేస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఈ ఏడాది జనవరిలో ఆరిహంట్ పబ్లికే షన్స్ నిర్వహించిన నేషనల్ ఒలంపియాడ్ పరీక్షల్లో స్థానిక రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. గణిత శాస్త్రంలో ఎస్.కె అభియా జాతీయ స్థాయి లో మొదటి ర్యాంక్, కే.పృథ్వీరాజ్ మూడో ర్యాంకు సాధించారు. ఒలంపియాడ్ పరీక్షలను మొత్తం 50మంది రాయగా, ఇందులో 23మందికి నేషనల్ ర్యాంకులు వచ్చాయని కళాశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జయ భారత రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఘనంగా వినుత జన్మదిన వేడుకలు

అన్నదానం చేస్తున్న వినుత కోట

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ వినుత కోటా జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపి 14చోట్ల కేక్ కట్టింగులు, అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని జనసేన కార్యాలయంలో వినుతను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జెడ్పీ ఛైర్మన్ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఎన్నికల్లో వైసిపికి ఓటేసి ఎమ్మెల్యే వెంకటేగౌడను గెలిపించాలని జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు(వాసు), వైసిపి రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి, ఎంపిపి మొగసాల రెడ్డప్ప, సర్పంచ్ రమణారెడ్డిలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఆలపల్లి పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచుతూ వైసిపికీ ఓటేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు నారాయణస్వామి, రూపా, జయకుమార, నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో జెడ్పీ ఛైర్మన్, తదితరులు

మలేరియా నివారణకు కృషి చేద్దాం.!

- చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రభావతిదేవి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ప్రభావతిదేవి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: 'ప్రపంచ మలేరియా దినోత్సవం' చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి ఆధ్వర్యంలో జిల్లా మలేరియా అధికారి ఎల్.శ్రీనివాసులు ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభావతి దేవి మాట్లాడుతూ మలేరియా ఆడ అనపీలస్ దోమ కాటు ద్వారా వస్తుందన్నారు. 2024వ సంవత్సరం నినాదం 'మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని వేగవంతం చేయడం' అనే అంశం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జయసింహ, జార్జ్, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గురువారం అంతార్జాతీయ మలేరియా దినోత్సవ ర్యాలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో జరిగింది.

పుత్తూరు టౌన్: వేప ఆకు పొగలు దోమలకు సెగలు అని పుత్తూరు రూరల్ మండలం పరమేశ్వర మంగళం హాస్పటల్ డాక్టర్ హేమభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్లు ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు.

దొరవారిసత్రం: మనుచి వ్యాధిని కట్టడి చేసినట్లు, మన మలేరియా వ్యాధి సోకకుండా మనం మన దేశాన్ని దోమల రహిత దేశంగా మారుద్దామని వైద్యాధికారులు చైతన్య, చంద్రకళ వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దొరవారిసత్రం పిహెచ్‌సి వైద్య సిబ్బంది మండల కేంద్రంలో దోమల నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు.

గూడూరు టౌన్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.వో మస్తానమ్మ మాట్లాడుతూ మలేరియా రహిత సమాజం కోసం, మనమందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రోహిణి, రామరాజు, శ్రీనివాస రావు, గోపి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.రాగ సుధా ఆధ్వర్యంలో నారాయణనం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసులు, సిహెచ్ఓ ఎం.రామచంద్రయ్య ఆరోగ్య విద్యాధికారి వరలక్ష్మి, సూపర్వైజర్ సుధాకర్, ఆరోగ్య సహాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధితునికి పరామర్శ

ప్రజాశక్తి-పలమనేరు: పెత్తందారుల దాడిలో గాయపడి పలమనేరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు భాను ప్రసాద్‌ను గురువారం జాతీయ మానవ హక్కు, అవినీతి నిర్మూలన సంస్థ నాయకులు పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం, పార్థసారథి మాట్లాడుతూ పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని కొంత మంది మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడం సమంజసం కాదన్నారు. సమాజంలో వ్యక్తి పొరపాటు చేస్తే చట్టానికి అప్పగించాలే కాని మానవత్వం మరిచి మృగాల్లాగా వ్యవహరించడం సరికాదన్నారు. దాడి జరిగి ఐదు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు పోలీసులు బాధ్యులు పైన కేసు నమోదు చేయకపోవడం చూస్తుంటే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నీరు కార్చడానికే ప్రయత్నిస్తున్నట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. అదే దళితుడు చిన్న పొరపాటు చేస్తే వెంటనే రమ్మని పోలీస్ స్టేషన్లో కూర్చొని పెట్టే అధికారులు దళితులపైన దాడి చేస్తే కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. రవికుమార్, గుర్రం సుబ్రమణ్యం, శ్రీనివాసులు, సుబ్బు, పాల్గొన్నారు.

ఎన్నికల సమస్యలు ఫోన్ ద్వారా అబ్జర్వర్లకు తెలియజేయండి: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలోఎన్నికలకు సంబంధించిన సమస్యలు ప్రజలు ఎన్నికల అబ్జర్వర్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, ఎన్నికల అబ్జర్వర్లు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలసి సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత అబ్జర్వర్ల ఫోన్ నెంబర్లు వివరాలు.. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం – ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ శంకర్ ప్రసాద్ శర్మ, ఫోన్ నెంబర్: 9281448308, నగరి, జి.డి. నెల్లూరు, అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ కైలాశ్ వాంఖడే ఫోన్ నెంబర్: 9281448305, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ – ఎం.డి షాదిక్ అలం, ఫోన్ నెంబర్: 92814 48302, పుంగనూరు, నగరి, జి.డి నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు – ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఎస్.శ్రీనివాస్ ఖన్నా, ఫోన్ నెంబర్: 92814 48307, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు – ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రోహన్ ఠాఖుర్, ఫోన్ నెంబర్:92814 48306.

టీడీపీకి బీజేపీ అమ్ముడుపోయింది: నారాయణస్వామి

ఎన్నికల ప్రచారంలో నారాయణస్వామి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: టీడీపీకి బీజేపీ అమ్ముడుపోయిందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆరోపించారు. గురువారం జీడీ నెల్లూరు, వెదురుకుప్పం మండలాల్లో వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అందులో భాగంగా జీడీ నెల్లూరు మండలం వేల్కూరు పంచాయతీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఏపీలో టీడీపీకి అమ్ముడుపోయిందని, ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో మాజీ డీసీఎంఎస్ అధ్యక్షులు బాబురెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, వైసీపీ యువనేత ప్రవీణ్ రెడ్డి, వేల్కూరు సర్పంచ్ లలిత మోహన్, ఎంపీటీసీ రంజని పాల్గొన్నారు.

ఎంపీ రెడ్డెప్పకు సన్మానం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: వైసీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప వెదురుకుప్పం మండలంలోని గంటావారిపల్లిలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు పద్మనాభరెడ్డి, రోసిరెడ్డిలు ఎంపీ రెడ్డెప్పను శాలువ కప్పి సన్మానించారు.

రామచంద్రప్పకు నివాళి

రామచంద్రప్ప మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం పంచాయతీకి చెందిన వైసీపీ వార్డు సభ్యులు వి.రామచంద్రప్ప ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి ఆ గ్రామానికి చేరుకొని రామచంద్రప్ప మృతదేహానికి నివాళులర్పించారు. యువనాయకులు శైలేష్ చక్రవర్తి, సచివాలయ కన్వీనర్ కార్తిక్, సర్పంచ్ జ్యోతి, శ్రీనివాసులు, ఎంపీటీసీ తనయుడు కేశవులు, పెద్దల మునిగౌడ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే సంక్షేమ ఫలాలు

- జెడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్ రాజా

ఇంటింటి ప్రచారంలో కుమార్‌రాజా

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: వైసీపీతోనే సంక్షేమ ఫలాలు అందుతాయని జెడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్ రాజా అన్నారు. గురువారం బంగారుపాళ్యం మండలంలోని బొమ్మాయిపల్లి పంచాయతీలలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. ఎంపీపీ అమరావతి, సింగల్ విండో అధ్యక్షులు దత్తురెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, వెంకటస్వామి, కిషోర్, కుమార్ రెడ్డి, నాగరాజా, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ రాజీనామా

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని నెల్లిపట్ల పంచాయతీ నల్లగుట్లపల్లి గ్రామ వాలంటీర్ వేలాయుధం గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు రాజీనామాను అందజేశారు.

వేగంగా.. ప్రజలకు అతి చేరువగా.!

- నీటి ఎద్దడి తీర్చేందుకు కమిషనర్ చొరవ
- ప్రత్యామ్నాయ చర్యలతో తీరుతున్న దాహార్తి
- నీటి సమస్యపై తక్షణమే స్పందించాలని అధికారులకు కమిషన్ అరుణ ఆదేశం

త్రాగునీటి సమస్యలపై ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ అరుణ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరంలో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య ఏర్పడింది. వార్డుల్లో సరిపడా నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న కమిషనర్ గురువారం నగరంలో నీటి సరఫరాను పరిశీలించారు. 28వ వార్డు వినాయకపురం పరిధిలో అక్కడి పరిస్థితిని ఆరాదీశారు. స్థానికులతో మాట్లాడారు. రెండు బోర్లలో నీటి పరిమాణం తగ్గిపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు వారు తెలుపగా.. కమిషనర్ ఈ విషయంపై అధికారులతో అక్కడికక్కడే చర్చించారు. నీటి కొరత తలెత్తకుండా ప్రస్తుతం సరఫరా చేస్తున్న ట్రిప్పులకు అదనంగా నీటి సరఫరా చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం కమిషనర్ స్థానికంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మేజర్ మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించాలని ఆదేశించారు. ప్రజలకు చేరువగా అతి వేగంగా కమిషనర్ స్పందిస్తున్నారంటూ పలువురు కొనియాడారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వినాయకపురం పరిధిలో ప్రాథమిక పాఠశాలలోని 94,95 పోలింగ్ కేంద్రాలను ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ గురువారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేర అన్ని సౌకర్యాలు ఉన్నాయా, ఎన్నికలకు సంబంధించిన అధికారుల ఫోన్ నెంబర్ల నమోదు వివరాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, డీఈ వెంకటప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈ లోకేష్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆదిశంకరలో ఫ్రెషర్స్‌కు క్రీడా పోటీలు

కళాశాలలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ ఫెస్ట్-2024లో భాగంగా మూడు విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల హెచ్‌వోడీ హరి తెలిపారు. ఆది శంకర ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ ఫెస్ట్-2024లో భాగంగా క్రీడా పోటీలు ప్రారంభించారు. పురుషుల విభాగంలో వాలీబాల్ కోకో కబడ్డీ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొని వారిలోని ప్రతిభను ప్రదర్శించారు. ఫిజికల్ కళాశాల హెచ్‌వోడీ హరి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. విద్యార్థులలో నెలకొని ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి మరింత ప్రోత్సాహం అందించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఫ్రెషర్స్‌కు అకాడమిక్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

వైసీపీకే నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ మద్దతు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: జనరంజక పాలన అందిస్తున్న వైసీపీ పార్టీకి నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ మద్దతు తెలియజేయడం అభినందనీయమని, రాబోయే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని గూడూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళి వెల్లడించారు. పట్టణంలోని సనత్ నగర్‌లో ఉన్న వైసిపి పార్టీ కార్యాలయం వద్ద నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళి మాట్లాడుతూ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వైసిపి పార్టీకి మద్దతు తెలియజేయడం సంతోషంగా ఉందని క్రమశిక్షణతో మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నాకు ఎమ్మెల్యేగా జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించారని తెలిపారు. సమావేశంలో నాయకులు చేవూరు విజయమోహన్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, ఆదూరు రత్నం, సుందరం తదితరులు పాల్గొన్నారు.

టీడీపి గెలుపుకు కృషి చేస్తాం

- రాష్ట్ర లిక్కర్ వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని టీడీపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్‌ను గురువారం ఏపీ లిక్కర్ వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సమస్యలను ఎదుర్కొన్నామని చంద్రన్న ప్రభుత్వంలో అయినా మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీంతో టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ తమ ప్రభుత్వం రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

విజయానికి తోడ్పడండి: రాజేష్

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: సత్యవేడు ఎమ్మెల్యేగా విజయానికి ప్రతి ఒక్కరి తోడ్పాటు కావాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. గురువారం నారాయణవనం మండలంలో మండల స్థాయి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి ప్రతి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి, నాయకులు సొరకాయలు, అన్నాదురై, దురైరాజ్, సాయి రవిచ గుణశేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నూకతోటి రాజేష్

ఓటేద్దాం.. భవితకు బాటేద్దాం..

గ్యాస్ సిలిండర్లపై పోలింగ్ తేదీ స్టిక్కర్లు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పౌరులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులు అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేశారు. గుర్తుంచుకోండి.. మే 13న పోలింగ్ తేదీ, అధికారం మీ చేతుల్లో.. ఈవీఎంల వద్ద ఉంది.. అంటూ పోలింగ్ తేదీ.. ఓటు విలువను గుర్తు చేస్తూ.. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్టిక్కర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఆర్వో, జేసీ పి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు.. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక స్వీప్ నోడల్ టీం ఓటు హక్కు ప్రాధాన్యత, పోలింగ్ తేదీలపై అవగాహన కోసం ప్రత్యేకంగా స్టిక్కర్లు రూపొందించారు. ఈ స్టిక్కర్లను ప్రజలకు చేరేలా గ్యాస్ సిలిండర్లపై అంటికించి సరఫరా చేస్తున్నారు. ఇదేవిధంగా జనం ఎక్కువగా గుమికూడే దుకాణాలు, రద్దీ ప్రాంతాల్లోనూ ఈ స్టిక్కర్లను ప్రజలకు తెలిసేలా అతికిస్తున్నారు. ఆటోలకు అతికించి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ అధికారి చిన్నయ్య, స్వీప్ నోడల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఆదరించండి: ఆదిమూలం

ఎన్నికల ప్రచారంలో ఆదిమూలం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: టీడీపీ సత్యవేడు ఎమ్మెల్యేగా ఆదరించాలని కోనేటి ఆదిమూలం ఓటర్లను అభ్యర్థించారు. గురువారం ఆయన కేవీబీ పురం మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు రామంజులు నాయుడు, గోపినాథ్ రెడ్డి, జయరాం రెడ్డి, కిరణ్ యాదవ్, మణి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పొంగిన పాతాళ గంగ

- దళితవాడకు తీరిన తాగునీటి కొరత

నూతన బోర్‌లో నుంచి ఉప్పొంగుతున్న గంగ

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం అన్నెమ్మగారిపల్లి పంచాయతీ ఎర్రగుంతలపల్లి హరిజనవాడ గ్రామంలో త్రాగునీటి బోరులో నీరు అడుగంటి పోవడంతో మంత్రి రామచంద్రారెడ్డి ఆదేశాలతో పంచాయతీ వారు నూతన బోరు వేయడంతో 750అడుగులలో నాలుగు ఇంచుల నీళ్లు పడ్డాయి. దీంతో గ్రామంలోని 45కుటుంబాల వారికి త్రాగునీటి సమస్య తొలగిందని సర్పంచ్ వనజమ్మ నాయకులు రమణారెడ్డి, విజయ్ పంచాయతీ కార్యదర్శి లలిత కుమారి తెలిపారు. త్రాగునీటి పైప్లైన్‌కు కనెక్షన్ ఇచ్చి గ్రామస్తులకు త్రాగునీరు అందజేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు.

కాకమ్మ.. దాహం తీరిందమ్మా.!

ప్రజాశక్తి - వెదురుకుప్పం: కార్వేటినగరం మండలం కొల్లాంగుంట పంచాయతీ మురగారెడ్డి హోటల్ పెరట్లో కాకి కొళాయి మూతితో తిప్పి నీళ్ల తాగడం అందరు గమనించారు. అక్కడే ఉన్నవారు ఆశ్చర్యానికి గురయ్యారు. పుస్తకాల్లో బొమ్మల్లో చూసిందే తప్ప.. లైవ్‌లో చూడడం ఇదే మొదటి సారి అని అక్కడికి వచ్చిన వారు చెబుతున్నారు. ఆశ్చర్యానికి లోనవుతున్నారు.

రాష్ట్ర స్థాయిలో
సంసిద్ క్యాంఫర్డ్ విద్యార్థి ప్రతిభ

ప్రతిభ కనబరచిన సంసిద్ క్యాంఫర్డ్ పాఠశాల విద్యార్థిని జ్యోతిషా

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగరం పరిధిలోని సంసిద్ క్యాంఫర్డ్ పాఠశాల ఈస్ట్ బ్రాంచ్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కె.జ్యోతిషా హైదరబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ 'సాక్షి స్పెల్‌బి' పోటీల్లో తృతీయ స్థానం సాధించి కాంస్యపథకం, రూ.3వేల నగదు బహుమతి సాధించి ప్రతిభచాటారని పాఠశాల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని జ్యోతిషాను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

జిల్లాకు జనరల్ అబ్జర్వర్ రాక

జనరల్ అబ్జర్వర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఎన్నికల నిర్వహణలో భాగంగా చిత్తూరుకు విచ్చేసిన ఎన్నికల పరిశీలకులు ఎం.డి షాధిక్ అలంని గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. షన్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వాగతం పలికారు. చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించిన జనరల్ అబ్జర్వర్‌గా ఎం.డి షాధిక్ అలం వ్యవహరించనున్నారు.

ఘనంగా మహిరా
చోటాఖాన్ కరాటే శిక్షణా కేంద్రం ప్రారంభం

కరాటే కేంద్రాన్ని ప్రారంభించిన సుమన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మహీరా చోటాఖాన్ కరాటే శిక్షణా కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గురువారం తిరుచానూరు ప్రధాన మార్గంలోని పద్మావతిపురంలో కరాటే జాతీయ కొచ్, మహీరా చోటాఖాన్ కరాటే శిక్షణా కేంద్రం నిర్వాహకుడు బి.సింహాచలం ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని ప్రముఖ సినీనటుడు డాక్టర్ తల్వార్ సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి, ఆరోగ్యం, ఆత్మరక్షణకు చక్కటి దిక్సూచి కరాటే విద్య అని ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు విద్యతో పాటు కరాటే నేర్పించి వారిలో మనోధైర్యం కలిగించేలా తగిన ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కరాటే శిక్షకులు కుమార్, నవీన్, సోము, అతిథులుగా దేవా, మురళి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం నగిరి నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ కైలాష్ వాంఖడే, మున్సిపల్ కమిషనర్ కేఎల్‌ఎం రెడ్డితో కలిసి పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన వివరాలను బూత్ లెవెల్ అధికారులతో విషయాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మరుగుదొడ్లలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు, ఎండ తీవ్రతకు కావలసిన షామియానులు, వగైరా, ఏర్పాట్లును వికలాంగులకు వీల్‌చైర్ సౌకర్యాలు, కమిషనర్‌ని అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికా రామ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: దేశం, రాష్ట్రం అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి టికారామ్ అలియాస్ టిక్కీరాయల్ తెలిపారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ఆయన గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మీడియాతో టిక్కీ రాయల్ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ అభివద్ధి కాంగ్రెస్ పార్టీ చేసిందని తెలిపారు. మిగిలిన ఏ పార్టీకి కూడా చిత్తూరులో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన అభివద్ధి చిత్తూరు నియోజకవర్గంలో తనను విజయపథంలో నడిపిస్తుందని టిక్కీరాయల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

నామినేషన్ వేస్తున్న టిక్కీ రాయల్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిత్తూరు నియోజకవర్గంలో తాను ఒక రూపాయి డబ్బు, ఒక్క మద్యం బాటిల్ కూడా ఓటర్లకు ప్రలోభ పెట్టకుండా నిజాయితీగా ఓట్లు అభ్యర్థిస్తానని తెలిపారు. అభివద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాలన్నారు.

కబ్జాదారులకు దాసోహం.!

- కోర్టులో ఉన్న స్థలంపై 145 సెక్షన్ దారుణం
- డిప్యూటీ తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: బంగారుపాళ్యం మండలం మొగలి వెంకటగిరిలో సుబ్రహ్మణ్యం రైతు భూమిని కబ్జా చేయడానికి కబ్జాదారులు పదే పదే ప్రయత్నాల చేసే క్రమంలో పొలంలో ఉన్న మామిడి చెట్లను కొబ్బరి చెట్లను నరికి వేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు జిల్లా ఆర్డీవోకి ఫిర్యాదు చేయగా దీనిపై కక్ష్య కట్టి 145 సెక్షన్ పెట్టడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత రైతుల ఆధీనంలో ఉన్న పొలంపై కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ డిప్యూటీ తహశీల్దార్ ఏమాత్రం లెక్కచేయకుండా, ఉన్నతాధికారులకు తెలియజేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల పొలంలోనే 145సెక్షన్ హెచ్చరిక బోర్డు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్డిఓ ఫోన్‌లో డిప్యూటీ తహశీల్దార్‌తో మాట్లాడుతూ కోర్టులో ఉన్న దానిపై 145సెక్షన్ ఎలా పెడతారని చెప్పినప్పటికీ తప్పుడు సమాచారంతో గురువారం పొలంలో 145సెక్షన్ హెచ్చరిక బోర్డు పెట్టడం దారుణం అన్నారు. బాధిత రైతులు తహశీల్దార్‌ని కలవగా ఆ విషయం నాకు తెలియదు ఆయన లీవ్‌లో ఉన్నారు సోమవారం రండి అని పంపించేశారు. బంగారుపాళ్యం మండలంలో ఇంత జరుగుతున్న జిల్లా ఉన్నతాధికారులు దీనిపై స్పందించకపోవడం దారుణమన్నారు. బాధిత రైతులకు వేరే పొలం లేదు ఇదే వారికి జీవనాధారం. ఆ పొలంలో వ్యవసాయం చేసి జీవనం సాగిస్తున్నారు. అదే లేకపోతే వీళ్ళ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రైతులు మాట్లాడుతూ డిప్యూటి తహశీల్దార్ తమ ప్రాణాలతో చలగాటమాడుతున్నారని చనిపోవడమే ఇంకా మిగిలి ఉందని దీనికి పూర్తి బాధ్యత తహశీల్దార్ వహించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి డిప్యూటీ తహశీల్దార్‌పై చర్యలు తీసుకొని బాధిత రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

జనం చంద్రబాబు కావాలంటున్నారు: ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రజలు చంద్రబాబు సిఎం కావాలని కోరుకుంటున్నట్లు చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గమళ్ళ ప్రసాద్‌రావు తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న ఆయన ఏడు నియోజకవర్గాల అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో ప్రత్యేక్షంగా పాల్గొన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలో జనం టిడిపిని స్వాగతిస్తున్నారని ఖచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. చిత్తూరు పార్లమెంట్ భారీ మేజార్టీతో విజయం సాధించనున్నట్లు చెప్పారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో చరిత్రను తిరగరాస్తామన్నారు. ఐదేళ్ళు రాష్ట్ర ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదని అభివృద్ధి అంటే ఉపాధి అవకాశాలు మెరుగుపడటం, నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడమేనని సాగు నీటికి సంబంధి ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం ఎలా అభివృద్ధి చెందుతుందని జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు ముఖ్యమైనవి ఉన్నప్పటికి నీటి తరలింపుపై దృష్టి సారించాలన్నారు. రాబోయే రోజుల్లో చిత్తూరు జిల్లా అభివృద్ధి కోసం తన వంతు సాయశక్తుల కృషి చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి అవకాశాలు పెంపు, తాగు, సాగునీటి సమస్య పరిష్కారం, యూనివర్శిటి ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు.

చిత్తూరు టిడిపి ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు

'గురజాలకే యాదవుల మద్దతు'

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ కే తమ మద్దతు తెలుపుతున్నామని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు కవిత సురేష్, ప్రధాన కార్యదర్శి చిన్నరాజులు తెలిపారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి చిత్తూరు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వైసీపీ పాలనలో యాదవుల సంక్షేమానికి ఎలాంటి నిధులు కేటాయించలేదని, బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు కూడా మంజూరు చేయలేదని, కూటమి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలు సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. రణ గారిని వర్గాలు అభివద్ధి చెందాలంటే వైకాపాను అంతమందించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న అఖిల భారత యాదవ సంఘం వాళ్లందరూ కోట మీ అభ్యర్థులకే తమ ఓట్లను వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నేతలు అశోక్ ఆనంద్ యాదవ్, చిట్టిబాబు, నాగరాజ యాదవ్, వెంకటేష్ యాదవ్, పయణి యాదవ్, గుణశేఖర్ యాదవ్, దాము యాదవ్, గౌతం యాదవ్, నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గురజాల జగన్మోహన్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నేతలు

రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ

చింతామోహన్

ఓటర్లను అభ్యర్థిస్తున్న చింతామోహన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు తొట్టంబేడు మండలాల పరిధిలోని చెల్లూరు, ఎండి పుత్తూరు, కందాడ, ముసలిపేడు, పూడి కాలనీ, ఇలగనూరు, కొణతనేరి, కనపర్తి, బేరివారి మండపం ప్రాంతాల్లో విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ఎన్నికల గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించి హస్తం గుర్తుకు ఓట్లు వేసి అభివద్ధికి చోటు కల్పించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ అభివద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడమే కాకుండా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక చట్టం చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు రూ.30 వేలు, ఇతర విద్యార్థులకు ఏడాదికి రూ.40వేలు స్కాలర్షిప్ల రూపంలో అందిస్తామన్నారు. అలాగే ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఉచితంగా ఇస్తామన్నారు. ప్రతిఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామన్నారు. బిజెపి మళ్లీ వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని, దీని వెనుక ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర దాగి ఉందనీ, ప్రజలు మేలుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ ఖాతాలోకి15 అసెంబ్లీ సీట్లు

ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

నామినేషన్ వేయడానికి ర్యాలీగా వెళుతున్న ఎం.ఎస్‌బాబు

ప్రజాశక్తి- పూతలపట్టు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఖాతాలో 15 అసెంబ్లీ స్థానాలు రానున్నాయని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. గురువారం భారీ జనసందోహం మధ్య ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రంగంపేట క్రాస్ నుంచి పూతలపట్టు వరకు భారీ ర్యాలీగా విచ్చేశారు. ర్యాలీకి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఎమ్మెస్ బాబు పెద్దఎత్తున పూల వర్షంతో గజమాలలతో ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఏపీలో చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ కాంగ్రెస్‌కు గుర్తింపు లభించిందని ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ బాబు అన్నారు. రాష్ట్రలో 15 సీట్లు వరకు కచ్చితంగా గెలుచుకుంటామని, దీనికంతటికి కారణం వైయస్ షర్మిల కషి అని కొనియాడారు. తమను గెలిపిస్తే నియోజకవర్గం అభివద్ధికి మరింత పాటుపడతారని హామీ ఇచ్చారు.